
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సోమవారం 15 జనవరి 2024
వికారాబాద్-మేడ్చల్

సంబరాల సంక్రాంతి

వాడవాడలా భోగి మంటలు

- ముగ్గులతో ఆకట్టుకున్న ముంగిళ్లు
- పతంగుల ఎగరవేత
- ప్రత్యేక పిండి వంటలు
- నేడు సంక్రాంతి, రేపు కనుమ

రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల ప్రజలు ఆదివారం భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున భోగి మంటలు వేసుకున్నారు. ముగ్గులతో వాకిళ్లను అందంగా ముస్తాబు చేశారు. అనంతరం పుణ్య స్నానాలు చేసి పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. పిల్లలకు భోగి పండ్లు పోసి దీవించారు. భోగభాగ్యాలు ప్రసాదించమంటూ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.





వాకిట్లో రంగు రంగుల చుక్కల ముగ్గులు.. చక్కని గొబ్బెమ్మలపై పువ్వులు.. భగభగ భోగి మంటలు.. హరిదాసుల కీర్తనలు.. డూడూ బసవన్నల ఆటలు.. నోరూరించే పిండి వంటలు.. నింగిని తాకే గాలి పటాలు.. ఉత్సవంలా జరుపుకునే సంక్రాంతి రానే వచ్చింది.. ఇంటింటా సంబురాలు తీసుకొచ్చింది. నేడు సంక్రాంతి, రేపు కనుమను కనుల పండువగా జరుపుకునేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలు సిద్ధమయ్యాయి. బంధుమిత్రులతో గ్రామాల్లో సందడి మొదలైంది.

భోగి మంటలతో వస్తుంది వెచ్చదనం
కోడి పందాలతో పెరుగుతుంది పౌరుషం
పల్లెటూళ్లలో జనసందోహంతో కోలాహలం
సంక్రాంతి సరదాలతో ఉప్పొంగే ఉత్సాహంతో..
ఈ పండుగను జరుపుకోవాలి మీరంతా..

(ఆంధ్రజ్యోతి, ఉమ్మడి జిల్లా నెట్‌వర్క్, జనవరి 14) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం భోగి పండగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భోగభాగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఉమ్మడి రంగారెడ్డి జిలా ప్రజలు తెల్లవారక ముందే చలి మంటలు వేసి బంధువులు, ఇరుగుపొరుగు వారితో కలిసి ఉత్సాహంగా భోగి వేడుకలు జరుపుకున్నారు. ఇంటిముంగిట కల్లాపి చల్లి ముత్యాల ముగ్గులు వేశారు. బాలికలు, మహిళలు ఇంటి ముంగిట్లో గొబ్బెమ్మలను ఆలంకరించడంతో కాలనీలు సందడిగా మారాయి. ఆవుపేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను ముగ్గుల్లో పెట్టి పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించారు. రేగుపండ్లు, నవధాన్యాలను పెట్టారు. తీపి వంటలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి ముందు పాలు పొంగించారు. పిల్లలు, పెద్దలు పతంగులు ఎగువేస్తూ బిజీగా కనిపించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలతో గ్రామాల్లో సందడి నెలకొంది. నేడు సంక్రాంతి, రేపు కనుమ పండుగ చేసుకోనున్నారు.

ఆయాల్లో భక్తుల రద్దీ

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట కట్టమైసమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. అలియాబాద్‌లోని శ్రీ రత్నాలయంలో భక్తుల కిక్కిరిసి పోయారు. అలాగే శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చెవెళ్లలో వేంకటేశ్వరాలయం, చిలుకూరు బాలాజీ టెంపుల్‌లో భక్తులు పూజలు చేశారు. వికారాబాద్‌లోని అనంతగిరి పద్మనాభస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.



గంగిరెద్దుల విన్యాసం



మేడ్చల్‌లో భోగి మంటలు

చిన్నారులకు భోగి పళ్లు



సంక్రాంతిని పురస్కరించుకుని భోగి రోజు తమ ఇళ్లల్లో చిన్నారులకు సాంప్రదాయ బద్ధంగా భోగి పళ్లను పోశారు. ఐదు రకాల పళ్లను కలిపి చిన్నారుల తలపై నుంచి భోగి పండ్లను పోయడం ఆనవాయితీ. ఈ పళ్ల పోయడంతో పిల్లలు ఆయురారోగ్యాలతో ఉంటారని పెద్దలు చెబుతుంటారు. అలాంటి సాంప్రదాయాన్ని వికారాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో పలు కుటుంబాలు కొనసాగించాయి.



మంత్రివర్గంలోకి వీర్లపల్లి శంకర్!



షాద్‌నగర్, జనవరి 14: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు చోటు కల్పిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. సంక్రాంతి పండుగ తర్వాత క్యాబినెట్ విస్తరణలో ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వనున్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డితో వీర్లపల్లి శంకర్ సన్నిహితంగా ఉండటంతో పాటు పార్టీ అధికారంలోకి రాకముందు పార్టీ పరంగా జిల్లాలో రేవంత్‌రెడ్డి ఏ పని అప్పగించినా శంకర్ బాధ్యతో చేసేవారన్న పేరుంది. పదేళ్లుగా షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పునరుజ్జీవం పోయడంలో శంకర్‌ది కీలక పాత్ర. నియోజకవర్గంలో బలంగా ఉన్న బీఆర్‌ఎస్‌ను ఓడించి ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకోవడంతో వీర్లపల్లి శంకర్‌పై సీఎం రేవంత్‌రెడ్డికి మరింత అభిమానం పెరిగిందని సమాచారం. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రజక సామాజిక వర్గం నుంచి ఒక్క బసవరాజు సారయ్య తప్ప వేరే ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకొనే రజక సామాజికవర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్‌ను తెలంగాణ మంత్రివర్గంలోకి తీసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

వైభవంగా గోదాదేవి కల్యాణం

కొడంగల్, జనవరి 14: పేదల తిరుపతిగా పేరొందిన శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ధనుర్మాస పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తోమాల సేవ, అర్చన, గంటా తదితర పూజా కార్యక్రమాలతో శ్రీ దారూరి శ్రీనివాసచార్యులు తిరుప్పావై ప్రవచనంతో ముగిశాయి. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయంలో శ్రీ గోదాదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి తిరుచ్చి ఉత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. ఈనెల 16న ఉదయం 8 గంటలకు శ్రీ వరహాస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి అమ్మవారికి తిరుమంజనం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

యంనంపేట్‌లో రంగనాయక స్వామి కల్యాణోత్సవం

ఘట్‌కేసర్ : పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని గోదాసమేత రంగనాయకస్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈసందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గోదా సమేత రంగానాయకస్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ రెడ్డియా నాయక్, కమిషనర్ వేమన్‌రెడ్డి, దేవాలయ ఈవో భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి, సాయిరెడ్డి, నాయకులు కాశయ్య, రాజేష్, శివకుమార్, శ్రీశైలం, బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, వెంకటస్వామి, భక్తులు పాల్గొన్నారు.



యంనంపేట్‌లో రంగనాయక స్వామికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

దేవరయంజాల్‌లో

శామీర్‌పేట: తూంకుంట మున్సిపల్ దేవరయాంజాల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మధుసూదన్ దంపతుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో గోదాదేవి కల్యాణం ఆలయ పూజారి సీతారామచార్యులు నిర్వహించారు. భక్తులు గోదాదేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం ధర్మకర్త బక్కోల రాణిశ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భీమిడి జైపాల్‌రెడ్డి, రామాలయం మాజీ ఛైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహ్మారెడ్డి, ఎల్లెంకి భారతమ్మ, యాదగిరి, రెడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

లైన్ క్లియర్

వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఏర్పాటుకు మార్గం సుగమం

- తాజాగా సీఎంను కలిసిన రైల్వే ఉన్నతాధికారులు
- కొత్త ప్రభుత్వంలో రైల్వేలైన్ ఏర్పాటుకు కసరత్తు
- నిర్లక్ష్యానికి గురైన రైలు మార్గాన్ని పూర్తి చేయాలని సీఎం ఆదేశాలు
- సమీప ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం




అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన కొడంగల్ ప్రాంతం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్‌కు సంబంధించి పనులపై కదలిక వచ్చింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ రైల్వే లైన్ పూర్తి చేసేందుకు సీఎం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా తాజాగా సీఎం దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ బృందం కలిసి చర్చించడంతో రైల్వేలైన్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

కొడంగల్, జనవరి14: ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన రైలు మార్గం త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వేలైన్‌ల అభివృద్ధి, కొత్త రైల్వేలైన్ల ఏర్పాటుపై ఈ నెల 9న సీఎం రేవంత్‌రెడ్డితో రైల్వే అధికారులు చర్చలు జరిపారు. సుదీర్ఘకాలంగా నిర్లక్ష్యానికి గురైన వికారాబాద్-కృష్ణా రైలు మార్గాన్ని పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సీఎం అధికారులతో తెలిపారు. దీంతో రైలు మార్గాన్ని పూర్తి చేస్తే సమీప ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉంటుందని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలుస్తుంది. ప్రధానంగా సీఎం రేవంత్‌రెడ్డి 2014 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంతో పాటు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్ ఏర్పాటు, పరిశ్రమల ఏర్పాటు, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం అమలుపై హామీలు ఇవ్వడం జరిగింది. గతంలో రైల్వేలైన్, పరిశ్రమల ఏర్పాటు నివేదికలు సీఎం కేసీఆర్ పెండింగ్‌లో ఉంచారని పదే పదే చెబుతూ వచ్చారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, తాను సీఎం కావడంతో కొడంగల్ ప్రాంతంలో ఈ మూడు అంశాలపై ప్రధాన ఎజెండగా ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది.

రూ. 2,196 కోట్లు విడుదల

కర్ణాటక సరిహద్దులో ఉన్న కొడంగల్ నియోజకవర్గం అన్నీ విధాలుగా ఎన్నో ఏళ్లుగా వెనకబాటుకు గురైంది. రవాణా సౌకర్యాలు, ఉపాధి మార్గాలు లేక ఈ ప్రాంత ప్రజలు వలసలే శరణ్యంగా జీవిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం రవాణా వ్యవస్థ మెరుగుపడేలా సెప్టెంబరు 8, 2023న వికారాబాద్-కృష్ణా నూతన రైల్వేలైన్ కోసం దక్షిణ మధ్య రైల్వేశాఖ జీవో నెం.418/2023-24 విడుదల చేసింది. వికారాబాద్ నుంచి పరిగి, కొడంగల్, హస్నాబాద్, కోస్గి, మద్దూర్, నారాయణపేట, మక్తల్ మీదుగా కృష్ణా వరకు రైల్వే లైన్ కోసం రూ.2,196 కోట్లు విడుదల చేసినట్లు జీవో జారీ చేసింది.


SOUTH CENTRAL RAILWAY
PRESS RELEASE
PUBLIC RELATIONS OFFICE, SECUNDERABAD - 500 071
Vikarabad - Krishna New Railway Line FLS Sanctioned

వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్ కోసం దక్షిణ మధ్య రైల్వే జారీ చేసిన జీవో

15 రైల్వే స్టేషన్ల ఏర్పాటు

రైల్వేలైన్ 2,647 కిలో మీటర్లు అంచనాతో 15 రైల్వేస్టేషన్ల ఏర్పాటు కోసం రూ.50,848 కోట్లు అంచనా వేశారు. ప్రస్తుతం వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్ ప్రాధాన్యతగా 122 కిలో మీటర్లు రైలు మార్గం ఏర్పాటుకు రూ.2,196 కోట్లతో అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఎంపీగా ఉన్న జితేందర్‌రెడ్డి రైల్వే లైన్ పనులను చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించారు. అప్పటి నుంచి సర్వేల పేరుతో కాలయాపన జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత దక్షిణ మధ్య రైల్వే శాఖ జీఎం అరుణ్‌కుమార్ జైన్‌తో చర్చించి అందుకు అవసరపడే రూ.18 కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

మూడు జిల్లాల ప్రజలకు సౌకర్యం

అన్ని విధాలుగా వెనకబాటుకు గురైన కొడంగల్ ప్రాంతం అభివృద్ధి దిశగా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. రైల్వే లైన్ ఏర్పాటుతో ఇటు వికారాబాద్ జిల్లాలో ఉన్న కొడంగల్, పరిగి, అటు ఉమ్మడి మహబూబ్‌నగర్ పరిధిలోని నారాయణపేట, మక్తల్ ప్రాంతాల ప్రజలకు సౌకర్యవంతంగా అవుతుంది. రైల్వేలైన్ ఏర్పాటుతో సమీప ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు ఉంటాయనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ ఆధారిత పంటలపై ఆధారపడి జీవిస్తున్న ఈ ప్రాంత ప్రజలకు పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురైన కొడంగల్ ప్రాంతం కొత్త ప్రభుత్వంలో కొడంగల్ నుంచి గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో ఈ ప్రాంతం అన్నీ విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అదే తరహాలో రైల్వేలైన్ ఏర్పాటుతో పాటు పరిశ్రమల ఏర్పాటు, తాగు, సాగునీటికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం



వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఏర్పడుతుంది. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయి. సీఎం కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. కొన్నేళ్లుగా రైల్వేలైన్ కోసం ఎదురు చూస్తున్న ఈప్రాంత ప్రజల కోరిక త్వరలోనే నెరవేరనుంది.

ముద్దప్పదేశ్‌ముఖ్, ఎంపీపీ, కొడంగల్

రైల్వేలైన్ ఏర్పాటుతో రవాణా వ్యవస్థ మెరుగు



ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురైన వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఏర్పాటు కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆ శాఖ అధికారులతో చర్చలు జరపడం శుభపరిణామం. రైలు మార్గం ద్వారా కొడంగల్ నియోజకవర్గంతో పాటు సమీప ప్రాంతాల ప్రజలకు రవాణా వ్యవస్థ మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ రైల్వేలైన్ పనులను త్వరగా ప్రారంభించాలి.

నందారం ప్రశాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, కొడంగల్

అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలి



సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించడంతో అన్నీ విధాలుగా అభివృద్ధి జరిగితే బాగుంటుంది. ఎన్నో ఏళ్లుగా వెనకబాటుకు గురైన ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. రైల్వేలైన్ ఏర్పాటు గురించి సీఎం రైల్వేశాఖ అధికారులతో చర్చించడం సంతోషించదగ్గ విషయం.

ముత్యప్ప, ఉపాధ్యాయ సంఘం నాయకుడు, కొడంగల్



ఘట్‌కేసర్‌లోని బైపాస్ చౌరస్తా వద్ద వాహనాల రద్దీ

సొంతూళ్లకు..

- ప్రయాణికులతో కిక్కిరిసిన రైళ్లు, బస్సులు
- భారీగా వాహనాలు.. తప్పని ట్రాఫిక్ తిప్పలు

ఘట్‌కేసర్, జనవరి 14 : సంక్రాంతి పండుగకు ప్రజలంతా సొంతూళ్లకు పయణమయ్యారు. దీంతో రోడ్లన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. మూడు రోజులుగా హైదరాబాద్- వరంగల్ జాతీయ రహదారి కిటకిట లాడుతున్నది. ఉద్యోగులు, బతుకుదెరువు కోసం నగరంతో పాటు, శివారు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు సంక్రాంతి పండుగను సొంతుళ్లలో జరుపుకునేందుకు తరలివెళ్లారు. దీంతో వరంగల్, నల్గొండ, యాదాద్రి-భువనగిరి జిల్లా, సూర్యాపేట, ఖమ్మం తదితర జిల్లాకు వెళ్లాల్సిన వాహనాలతో ఘట్‌కేసర్‌లోని హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి మొత్తం వాహనాల నిండి పోయింది. దీంతో వరంగల్, నల్గొండ జిల్లాకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, రైళ్లు, ప్రైవెటు వాహనాలు కిక్కిరిసిన ప్రయాణికులతో వెళ్లాయి. పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారితో పాటు ఐనవోలు (ఐలేనుమల్లన్న) జాతరకు వెళ్లే వారితో వాహనాల్లో కాలు మోపడానికి సందులేనంతగా నిండిపోయాయి. వాహనాల రద్దీ భారీగా పెరగడంతో ఘట్‌కేసర్‌లోని బైపాస్ చౌరస్తాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రధానంగా జాతీయ రహదారిపై కార్ల రద్దీ భారీగా పెరిగింది.

చైతన్యనగర్‌లో నేడు కిషన్‌రెడ్డి పర్యటన

తాండూరు/పెద్దేముల్, జనవరి 14: పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌కు సోమవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రానున్నారని తహసీల్దారు కిషన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు. రమేష్ తెలిపారు. ప్రధాన మంత్రి జనజాతీయ ఆదివాసి న్యాయ అభియాన్(జన్‌ధన్)అనే కేంద్ర పథకాన్ని ఆయన ఉదయం 11గంటలకు చైతన్యనగర్‌లో ప్రారంభించనున్నారని చెప్పారు. కేంద్ర మంత్రితో పాటు జిల్లా అధికారులు కూడా వస్తున్నారని తెలిపారు. కాబట్టి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు అందరు ఉదయం 9గంటల వరకు హాజరు కావాలన్నారు.

నేడు కడ్తాలలో ప్రధాని వర్చువల్ సమావేశం

- ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర నోడల్ అధికారి కృష్ణవేణి
- హాజరుకానున్న ఆమనగల్లు, కడ్తాల మండలాల చెంచులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నోడల్ అధికారి కృష్ణవేణి, డీటీడీవో రామేశ్వరి

కడ్తాల్ , జనవరి 14 : ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేడు మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో జిల్లా పరిధిలోని చెంచులతో ప్రధాని మోది వర్చువల్‌గా సమావేశం కాబోతున్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్చువల్ సమావేశానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. ఎస్ఎస్‌టీఎఫ్‌డీసీ తెలంగాణ జోనల్ మేనేజర్, పీఎం జన్ మాన్ నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి మోత ఈ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కడ్తాల్ మండలంలోని 9 ప్రాంతాలలో 513 మంది, ఆమనగల్లు మండలంలోని శంకర్ కొండ తండాలో 51 మంది, ఆమనగల్లు మున్సిపాలిటీ చెంచు కాలనీలో 46 మంది చెంచులు ఉన్నారు. ప్రధాని వర్చ్యువల్ సమావేశానికి ఈ రెండు మండలాల్లోని 11 చెంచు కాలనీల నుంచి చెంచులను సమావేశానికి తీసుకురావడానికి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి ఆధ్వర్యంలో ఎంపీడీవోలు రామకృష్ణ, పారుఖ్‌హుస్సేన్, మునిసిపల్ కమిషనర్ శ్యామ్‌సుందర్ అన్ని ఏర్పాట్లు చేశారు. వర్చ్యువల్ సమావేశానికి వేదిక, స్ర్కీన్లు, వివిధ శాఖలకు సంబందించిన స్టాళ్ల ఏర్పాటు చేశారు. పీఎం జన్‌మాన్ పథకం అమలుతో, చెంచులకు కలిగే ప్రయోజనాల గురించి ప్రధాని వర్చ్యువల్ సమావేశంలో మాట్లాడుతారని అధికారులు చెప్పారు. చెంచుకలకు ఆధార్ కార్డులు, ఇతర ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ ఖాతాలు అందిస్తామని అధికారులు తెలిపారు. అదేవిదంగా కిసాన్ కార్డులు, జన్‌ధన్ బ్యాంక్ ఖాతాలు, అయుష్మాన్‌భారత్ కార్డులు అందిస్తామన్నారు. చెంచుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వారికి వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వాహనాన్ని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డీడీ పద్మజ, ఎంపీడీవో రామకృష్ణ, హెచ్‌డబ్ల్యూవో రాములు తదితరులు పాల్గొన్నారు.

జేపీ దర్గాలో ఎమ్మెల్యే వీర్లపల్లి ప్రార్థనలు



కొత్తూర్, జనవరి 14 : మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులో గల హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర అజ్మీర్ షరీఫ్ దర్గా కోసం జేపీ దర్గా భక్తుల నుంచి ప్రతియేటా పంపే చాదర్ సమర్పణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. చాదర్ సమర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా ముజావర్లు ఎమ్మెల్యేను ఆశీర్వదించి, ప్రసాదాలు అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆగీర్ రవి కుమార్‌గుప్త, కాంగ్రెస్ నాయకులు ముబారక్‌అలీ, అన్వర్ పాల్గొన్నారు.

'డప్పు-చెప్పు' వృత్తుల వారికి ప్రాధాన్యం ఇవ్వాలి

కందుకూరు, జనవరి 14: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం డప్పు-చెప్పు వృత్తుల సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి.శివన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం నేతలతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఆ సంఘం ఎన్.మహేష్, మంద రాజు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

క్రీడలతో మానసికోల్లాసం : ఏసీపీ

మహేశ్వరం, జనవరి 14 : క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీర ధారుడ్యానికి ఎంతో దోహదపడుతాయని మహేశ్వం ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మహేశ్వరం మండలం పెండ్యాలలో నంభాత్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు బాలకిష్టమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రామిరెడ్డి, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, అంజిరెడ్డిల ఆర్థిక సౌజన్యంతో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. శనివారం రాత్రి ముగిసిన పోటీలకు ఏసీపీ బహుమతులు ప్రదానం చేశారు. మొత్తం 60 జట్లు పాల్గొని తలపడగా ఫైనల్ పోరులో నాగిరెడ్డిపల్లె, రావిరాల జట్లు తలపడగా నాగిరెడ్డిపల్లె విజేతగా నిలిచింది. మహేశ్వరం సీఐ ముని, రాజేష్, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

సంక్రాంతి క్రీడోత్సవాలు ప్రారంభం

మంచాల, జనవరి 14 : సంక్రాంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా క్రీడోత్సవాలు నిర్వహించారు. చిత్తాపూర్‌లో జరిగిన క్రీడలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేష్, మండలాధ్యక్షుడు రమేష్, దన్నె బాషయ్య, రావుల జంగయ్య, నాగరాజులు ప్రారంభించారు. చీదేడ్‌లో ఎస్సై రవినాయక్, ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, చీమల జంగయ్యయాదవ్, రమాకాంత్‌రెడ్డిలు ప్రారంభించారు. బద్రీనాథ్‌గుప్త, ఎంపీటీసీ పి.సుకన్య, ఏర్పుల చంద్రయ్య, కారింగ్ జంగయ్యగౌడ్, మోతీరాం, గుడి మల్లచంద్రయ్య, జాపాలలో సీహెచ్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

సంకల్పబలం విజయానికి నాంది

కడ్తాల్, జనవరి 14 : లక్ష్యం ఉన్నతంగా ఉండి పట్టుదలతో ముందుకు సాగే వారు సునాయాసంగా విజయాన్ని చేరుకుంటారని డీసీసీ అధికార ప్రతినిధి, ఎంపీటీసీ ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం సమీపంలోని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సిటీలో సంక్రాంతిని పురస్కరించుకొని హనుమాన్ యూత్, కడ్తాల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేత జట్లకు మొదటి బహుమతి గూడూరు శ్రీనివాస్ రెడ్డి రూ.25 వేలు, రెండవ బహుమతి సర్పంచ్ రూ.15,116లు సమకూర్చి డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, నిర్వాహకులతో కలిసి అందజేశారు. క్రీడాకారులకు పాలాది శ్రీనివాస్, బాచిరెడ్డి రవీందర్ రెడ్డి, బండ శ్రీను లు భోజన వసతి కల్పించారు. పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, బీసీ సంఘం మండలాధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు జహంగీర్‌అలీ, ఎన్ఆర్ఐ శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కడారి రమేశ్, యాదయ్య, ఇమ్రాన్‌బాబా, నిర్వాహకులు వరికుప్పల రాజు, విజయ్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, సీహెచ్ మహేశ్, అనిల్ గౌడ్, హర్షవర్ధన్, జగన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

కొత్తూర్, జనవరి 14: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిద్దాపూర్‌లో సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీని శేఖర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. టోర్నీలో 7జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు చెప్పారు. మొదటి బహుమతి రూ.12వేలు, రెండో బహుమతి రూ.6వేలతో పాటు మెమెంటోలు అందజేస్తామని తెలిపారు. మాజీ సర్పంచ్ ఎల్లారం నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాసుల జంగయ్య, నాయకులు ఎల్లారం రవీందర్‌రెడ్డి, కుమార్, ఖాజా, ఎస్కే జాఫర్‌పాషా, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్ : బహుమతులు అందజేస్తున్న గూడూరు శ్రీనివాస్ రెడ్డి



పర్యాటకుల సందడి

ధారూరు మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు ప్రాంతం ఆదివారం సందర్శకులతో సందడిగా కనిపించింది. వివిధ ప్రాంతాల నుంచి కుటంబ సభ్యులతో, స్నేహితులతో వచ్చిన సందర్శకులు ప్రాజెక్టు పరిసరాలను తిలకిస్తూ సరదాగా గడిపారు. కొంత మంది బోట్‌ల విహారిస్తూ ఎంజాయి చేశారు. ప్రాజెక్టు నీటిలో ఈత కొడుతూ, సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేశారు.

ధారూరు, జనవరి 14

'పీఏసీఎస్'తో పేదలకు ఆర్థిక చేయూత

రంగారెడ్డి అర్బన్/చేవెళ్ల, జనవరి 14 : పీఏసీఎస్ ద్వారా పేదలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నట్లు ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో బ్యాంగిల్, కిరాణ జనరల్ స్టోర్లను మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్‌తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పీఏసీఎస్ తరఫున నిరుపేదలకు చేయూతనివ్వడమే లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో రైతులు, కూలీలు వ్యవసాయంతో పాటు వ్యాపార రంగంలోకి రావాలనే ఉద్దేశంతో సహకార సంఘం ద్వారా పర్సనల్ సేవింగ్స్ లోన్ ఇచ్చి చేయూత ఇస్తున్నామన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని కోరారు. ఇప్పటి వరకు గ్రామంలో చిరు వ్యాపారుల కోసం రూ.50 లక్షల వరకు సహకార సంఘం నుంచి రుణ సౌకర్యం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సతీష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, మంగ శ్రీధర్‌రెడ్డి, శివశంకర్ గౌడ్, గౌడ్ చర్ల రమేష్, కె. మల్లప్ప, జి.జంగారెడ్డి, దర్శన్‌రెడ్డి, సతీష్ గౌడ్, మల్లేష్, సింధు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముడిమ్యాలలో బ్యాంగిల్స్‌లో స్టోర్‌ను ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చౌదరిగూడ విద్యార్థిని



నూరిన్

చౌదరిగూడ, జనవరి 14: ఈనెల 15 నుంచి 18 వరకు జనగామ జిల్లాలో జరగనున్న 67వ ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని నూరిన్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్‌చారి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విల్సన్ సునీల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం చాలా సంతోషమన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని నూరిన్‌ను అభినందించారు.



జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

సెల్‌టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

ఘట్‌కేసర్, జనవరి 14: సెలవు దినాల్లో గుట్టుచప్పుడు కాకుండా సెల్‌టవర్ నిర్మించడాన్ని నిరసిస్తూ ఎన్‌ఎఫ్‌సీనగర్ కాలనీవాసులు ఆదివారం ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఎన్‌ఎఫ్‌సీనగర్ కాలనీలోని సీ-2లోని ప్రధాన రోడ్డులో గల ఓ ప్రైవేట్ పఠశాల భవనంపై సెల్‌టవర్ నిర్మాణం చేపడుతున్న విషయం తెలుసుకున్న కాలనీవాసులు అక్కడికి చెరుకొని ఆందోళనకు దిగారు. ఈవిషయమై మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం అందించడంతో సిబ్బంది రంగంలోకి దిగి పనులను నిలిపివేయించారు. కాలనీ వాసులు మాట్లాడుతూ పాఠశాల భవనంపై సెల్‌టవర్ ఏర్పాటు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే కేంద్రీయ విద్యాలయంతో పాటు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని సెల్‌టవర్ నిర్మాణంలో రేడియేషన్ పెరిగి ప్రజలు, ప్రధానంగా చిన్న పిల్లలు, వృద్ధులు వ్యాధులబారిన పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. సెల్‌టవర్‌ను ఇళ్లమధ్య కాకుండా నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా నాలుగో అంతస్తు నిర్మించి అందులో సెల్‌టవర్ ఏర్పాటు చేయడంపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సెల్‌టవర్ నిర్మాణాన్ని ఆపకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



గ్రామ దేవత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దైవచింతనతో మానసిక ప్రశాంతత

దోమ, జనవరి 14: దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దోర్నాలపల్లి గ్రామంలో ఆదివారం మైసమ్మ దేవత పండగ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతీ గ్రామంలో గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామదేవతకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దోమ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ యాదయ్యగౌడ్, దొంగ ఎన్కెపల్లి సర్పంచ్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

పాత పంటల జాతరకు తరలిన టీవీవీ ప్రతినిధులు

బొంరాస్‌పేట్, జనవరి 14: సంక్రాంతి పండగను పురస్కరించుకొని జహీరాబాగ్ దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(డీడీఎస్) ఆధ్వర్యంలో న్రా సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం జాడి మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన పాత పంటల జాతరకు తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధులు ఆదివారం తరలివెళ్లారు. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ రుక్మిణితో పాటు సంఘం ప్రతినిధులు చంద్రవ్వ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాత పంటల ప్రదర్శన ఎడ్ల బండ్ల జాతర కోలాటం నిర్వహించారు. పాత పంటలు కనుమరుగవుతున్న నేపథ్యంలో చిరుధాన్యాలు పండించాలని సూచించారు. 24 సంవత్సరాల నుంచి దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, గౌరారం గోపాల్, కవిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షుడు కేవీయం వెంకట్, ప్రధాన కార్యదర్శి వెంకట్ వంశరాజ్, సభ్యులు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న అంజయ్య

సేవా కార్యక్రమాలు అభినందనీయం

» మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కేశంపేట, జనవరి 14: ప్రజా ప్రతినిధులు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శీతాకాలంలో చలితో ఇబ్బందులు పడుతున్న వయో వృద్ధులు, వితంతువులకు చింతకుంటపల్లి సర్పంచ్ పార్వతమ్మ జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంజయ్య పాల్గొని దుప్పట్లను అందజేశారు. సర్పంచ్‌ను అభినందించారు. అనంతరం బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్ యాదవ్, మహేందర్, శ్రీశైలం, యాదయ్య, బైకని మల్లేష్, ఎ. మల్లేష్, వెంకటయ్య, కొండల్‌రెడ్డి, సత్యనారాయణ, రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మహర్దశ!

కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. ఆలయ అభివృద్ధితో మినీ తిరుపతిగా రూపుదిద్దుకోనుంది. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌తో అప్పటి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రతిపక్షంలో ఉండటంతో నిధులు మంజూరు కాకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయింది. ప్రస్తుతం కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో మినీ తిరుపతిగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయి. అలాగే పోలెపల్లి ఎల్లమ్మ ఆలయం, బావోజీ ఆలయాలను పర్యాటక కేంద్రాలుగా సీఎం అభివృద్ధి చేస్తారని ఎదురుచూస్తున్నారు.

- » మినీ తిరుపతిగా కొడంగల్ వేంకటేశ్వరస్వామి ఆలయం
- » ఆలయాల అభివృద్ధికి రూ.100 కోట్ల ప్రతిపాదనలు
- » పర్యాటక కేంద్రాలుగా పోలెపల్లి ఎల్లమ్మ, బావోజీ ఆలయాలు
- » ప్రతీ సారి శ్రీనివాసుడి దర్శనంతో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం
- » గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

కొడంగల్, జనవరి 14: పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ రూపురేఖల మార్పుతో మినీ తిరుపతిగా రూపుదిద్దునురేందుకు మార్గం సుగమం కానుంది. సీఎం రేవంత్‌రెడ్డి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేశారు. ఇందుకు తోడు నియోజకవర్గ పరిధిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోస్గి మండల పరిధిలోని పోలెపల్లి ఎల్లమ్మ ఆలయం, మద్దూర్ మండల తిమ్మారెడ్డిపల్లిలో వెలిసిన గిరిజనుల ఆరాధ్య దైవం బావోజీ ఆలయాన్ని పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తుంది. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు మరో రెండు ఆలయాలకు దాదాపు రూ.100 కోట్లకు పైగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది.

ఇక్కడి నుంచే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

ఎన్నికల ప్రచారంలో శ్రీవేంకటేశ్వరుడి దర్శనంతో రేవంత్‌రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టడం ఆనవాయితీగా మారింది. గతంలో 2014 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన రేవంత్‌రెడ్డి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌తో అప్పటి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రతిపక్షంలో ఉండటంతో నిధులు మంజూర్ కాకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయింది. కానీ ప్రస్తుతం కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో మినీ తిరుపతిగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయి.

పురాతన ఆలయ విశిష్టత

భక్తుడు నందారం మిడిదొడ్డి నర్సింహులు గుప్తా ప్రతిసంవత్సరం తిరుపతికి వెళ్లి స్వామివారిని దర్శించుకునేవారు. రానురాను వృద్ధాప్యంతో తిరుపతికి వెళ్లలేని స్థితిలో మదన పడుతుండగా స్వయాన శ్రీ వేంకటేశ్వర స్వామి కలలో వచ్చి కొడంగల్‌లోనే కొలువు దీరుతా ఆలయాన్ని నిర్మించాలని భక్తుడిని ఉపదేశించారు. దీంతో అప్పట్లో 1970లో ఆలయ నిర్మాణం పూర్తితో పాటు విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుసంధానంగా నిత్య పూజలు, కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. పురాతన దేవాలయంగా పేరొందిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం కనీస సౌకర్యాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని చెప్పవచ్చును.


అభివృద్ధికి ఆమడదూరం

ఆలయ ధర్మకర్త మిడిదొడ్డి నర్సిములు గుప్తా కుటుంబ సభ్యులైన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నందారం సూర్యనారాయణ 2001లో టీటీడీ బోర్డు సభ్యుడిగా ఎంపికయ్యారు. అప్పట్లో టీటీడీ ద్వారా నిధుల సమీకరణతో జాతర స్థలంలో దాదాపు రూ.కోటి వ్యయంతో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగింది. మరింత అభివృద్ధి చేయాలని భావించినా ఆయన అకాల మరణంతో ఇక ఆలయం అభివృద్ధికి నోచుకోక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. అనంతరం 2009లో ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి ఆలయ అభివృద్ధికి కృషి చేసినా నిధుల మంజూర్ లేక నిలిచిపోయింది.



కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం

మినీ తిరుపతిగా ప్రతిపాదనలు



శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధితో మినీ తిరుపతిగా రూపుదిద్దుకోనుంది. ఇందుకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. అభివృద్ధిలో భాగంగా శ్రీవారి మాడా వీధుల విస్తరణ, వంద గదులతో కూడిన ధర్మశాల మండపం, అలంకరణ మండపం, ఉయాల సేవ మండపం, గోశాల నిర్మాణం, స్వామివారి పుష్కరిణి విస్తరణ, కళ్యాణ కట్ట నిర్మాణం, స్వామివారి కళ్యాణ, పవిత్రోత్సవ మండపాలు, ఆలయ రాజగోపురం, ఉత్తర రాజగోపురం అభివృద్ధి, అర్చక భవనం రెండతస్తులతో విశాలమైన గదులతో నిర్మించడం, వాహన మండపం, అద్దాల మండపం, స్వామివారి అభిషేక, వసంత మండపం, స్వామివారి ప్రసాదం తయారి భవనం, యాగా శాల, దేవాలయ గుర్తింపుకు 4ఆర్చ్ గేట్ల నిర్మాణం, రాజగోపుర కలశ, ప్రతిష్ఠ, సంప్రోక్షణ, పారువేట మండపం, బావి పునరుద్ధరణ చేపట్టడం, పుష్కరిణి దగ్గర చక్రస్నాన మండపం, నిత్యా అన్నదానసత్రం, వంటశాల, జాతర స్థలం, వసంత మండపం అభివృద్ధి కోసం కనీస అవసరాలు, నిర్మాణ పనులను పూర్తి చేయడం, ఆలయం ముందు భాగంలో సువిశాలైన ప్రాంతంగా రూపు దిద్దుకోవడం, వినాయక చౌరస్తా నుంచి ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులు, తదితర వాటితో ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.



పోలెపల్లి ఎల్లమ్మ ఆలయం



మద్దూర్ మండలంలోని బావోజీ ఆలయం

సీఎం రేవంత్‌రెడ్డి కృషితో ఆలయ అభివృద్ధి



పురాతన దేవాలయంగా పేరొందిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం సీఎం రేవంత్‌రెడ్డి కృషితో అన్నీ విధాలుగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేసినా గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. ప్రస్తుతం కొడంగల్ నుంచి గెలుపొందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఆలయం మినీ తిరుపతిగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.

నందారం శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త

పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి



స్వయంభూగా వెలిసిన గ్రామదేవత పోలెపల్లి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తే బాగుంటుంది. మినీ మేడారంగా పేరొందిన ఎల్లమ్మ ఆలయానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. వారికి సరిపడా సౌకర్యాలు సమకూర్చి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సీఎం కృషి చేస్తారని ఆశిస్తున్నాం.

ముచ్చట వెంకటేశ్, పోలెపల్లి ఆలయ కమిటీ చైర్మన్

బావోజీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి



గిరిజనుల ఆరాధ్యదైవంగా భావించే బావోజీ ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రతీ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో జరిగే జాతర ఉత్సవాల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొని దర్శించుకుంటారు. ఈ ప్రాంతంలో వెలుగొందుతున్న బావోజీ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా మారిస్తే బాగుంటుంది.

అనిల్‌నాయక్, బంజార సేవా సంఘం నాయకులు, మద్దూర్

పర్యాటక కేంద్రాలుగా పోలెపల్లి, బావోజీ ఆలయాలు

కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి, మద్దూర్ మండలాల్లో స్వయంభూగా వెలిసిన ప్రధాన ఆలయాలు పోలెపల్లి, బావోజీ ఆలయాల అభివృద్ధితో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోనే మినీ మేడారంగా సంక్రాంతి తర్వాత వచ్చే లక్షలాది భక్తులతో పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. ప్రతీ ఆది, మంగళ, శుక్రవారాల్లో ఆలయంలో మొక్కులు తీర్చుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తారు. కనీస సౌకర్యాల లేమితో భక్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆలయంతో పాటు గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోనే అతిఎత్తైన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ఉండటం భక్తులను ఆకట్టుకుంటుంది. ఇదీలా ఉండగా గిరిజనుల ఆరాధ్య దైవం భావోజీ జాతర ఉత్సవాలు మద్దూర్ మండలం తిమ్మారెడ్డిపల్లిలో వైభవంగా కొనసాగుతాయి. ఉత్సవాలతో పాటు ఏడాది పొడవునా గిరిజనులు బావోజీకి ప్రత్యేక పూజలతో దర్శించుకోవడం జరుగుతుంది. ఈ ఆలయాలను ప్రత్యేక నిధుల మంజూరుతో అన్నీ విధాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది.

'ఔటర్' అక్రమాలపై ఉద్యమించాల్సిందే

పీసీఐ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం




సమావేశంలో మాట్లాడుతున్న లొట్టి ఈశ్వర్

ఘట్‌కేసర్, జనవరి 14: ఘట్‌కేసర్‌లో ఔటర్ భూముల అక్రమాలపై ఉద్యమాన్ని తీవ్రం చేయాలని ఘట్‌కేసర్ మండల సీపీఐ మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. పోచారం మున్సిపాలిటీ ఆర్జీకే కాలనీలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ప్రధానంగా ఘట్‌కేసర్‌ని ఔటర్ జంక్షన్‌లో భారీ అక్రమాలు జరిగాయని, ఈ విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఔటర్ కోసం సేకరించిన భూమిలో ఎళ్ల తరబడి బీఆర్ఎస్ నాయకులతో పాటు మరికొంత మంది పాగావేశారన్నారు. పేదలు తలదాచుకోవడానికి గుడిసెలు వేసుకుంటే కూల్చివేసే అధికారులు ఏకంగా రూ.200కోట్లకు పైగా విలువైన భూమి ఆక్రమణలకు గురైతే అధికారులు ఏం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఓవైపుఆయా పార్టీలకు చెందిన నాయకులు, డ్యానో పరిశ్రమ యాజమాన్యం మరోవైపు ఔటర్ సర్వీసు రోడ్డు నిర్మించాల్సిన స్థలాన్ని ఆక్రమించారని ఆరోపించారు. ఈభూమిని బ్యాంకుల్లో తాకట్టుపెట్టి రుణాలు పొందుతున్నా ప్రభుత్వం మొద్దునిద్ర వీడకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సర్వీసు రోడ్డు లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని తీర్మానించారు. నాయకులు సమష్టిగా అక్రమాలపై ఫిర్యాదులు చేయాలని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కల్లూరి జయచంద్ర, సదాశివ, సరిత, అనంతలక్ష్మీ, మురళి, సోమన్న, యాదమ్మ లక్ష్మీ, రామచంద్రం పాల్గొన్నారు.

న్యాయవిచారణ జరిపించాలి: టీజేఎస్

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో ఔటర్ రింగ్‌రోడ్డు జంక్షన్ నిర్మాణం సేకరించిన భూమిలో జరిగిన ఆక్రమణలపై న్యాయవిచారణ జరిపించాలని టీజేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారం లక్ష్మారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఔటర్ జంక్షన్ నిర్మాణానికి సేకరించిన భూమిని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకోకుండా నిర్లక్ష్యం వహించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్ఎండీఏ భూముల్లో క్రయవిక్రయాలను నిషేదించి, నోటిపై అయిన తర్వాత జరిగిన అన్ని భూముల క్రయవిక్రయాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈస్కామ్‌కు బాధ్యులైన సబ్‌రిజిస్ట్రార్‌లను, ప్రభుత్వం నోటిపై చేసిన భూములకు రుణాలు ఇచ్చిన బ్యాంకు అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈవిషయమై టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడైన ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యను వివరిస్తామన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాస్ గౌడ్

'జోడో న్యాయ యాత్ర'కు దేశవ్యాప్త మద్దతు

కడ్తాల్, జనవరి 14 : భారత్ జోడో యాత్ర ఇచ్చిన స్ఫూర్తి, ఉత్సాహంతో ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన రెండో విడత జోడో న్యాయ యాత్ర దేశ ప్రజలను ఏకం చేస్తుందని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మణిపూర్‌లో ప్రారంభమైన యాత్ర 15 రాష్ట్రాలు, 110 జిల్లాలు, 100 లోక్‌సభ నియోజకవర్గాల మీదుగా 6,717 కిలోమీటర్లు సాగి మార్చి 21న ముంబైలో ముగుస్తుందన్నారు. కడ్తాల మండలం మైసిగండిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్ర దేశ ప్రజల్లో మనోధైర్యాన్ని నింపుతుందన్నారు. వచ్చేఎన్నికల్లో రాహుల్ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. జోడో యాత్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. యాత్రకు దేశవ్యాప్తంగా వివిధ పార్టీలు, సంఘాలు, ప్రజలు మద్దతు తెలుపడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం మతం పేరుతో సెంటిమెంట్ రాజకీయాలు సాగిస్తుందని ఆరోపించారు. తెలంగాణ మాదిరిగానే కేంద్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ పాలన, రాజ్యాంగబద్ధంగా కొనసాగుతుందన్నారు. రాహుల్ రెండో విడత యాత్ర ప్రారంభంతో కాంగ్రెసేతర పార్టీల్లో ఓటమి భయం పుట్టుకుందని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సమావేశంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు బీచ్య నాయక్, జగన్, దోకూరు ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హీరాసింగ్, నాయకులు జవహర్‌లాల్, కృష్ణానాయక్, ఫరీద్, శ్రీకాంత్, అలీం, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన భోగి సంబురాలు

వికారాబాద్, జనవరి 14: వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మొదటి రోజు ఆదివారం భోగి పండుగను వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఇంటా నవధాన్యాలు, సరిసంపదలు ఏడాది పాటు లోటులేకుండా ఉండాలని కోరుకుంటూ పాత వస్తువులను భోగి మంటల్లో వేశారు. మహిళలు తెల్లవారుజాము నుంచే చలిని లెక్కచేయకుండా మంగళ స్నానాలు ఆచరించి ఇంటిముంగిళ్లలో రంగురంగుల ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించారు. ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. చిన్నారులు గాలిపటాలు ఎగుర వేస్తూ సంతోషంగా గడిపారు.

మోమిన్‌పేట్: గ్రామాల్లో భోగి పండుగ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు పోశారు. అందులో చెరుకు గడలు, రేణు పండ్లు, పువ్వులు, రూపాయి నాణెలు 11, వేరుశనగలతో చిన్నారుల నుదుటిపై బొట్టు తిలకం పెట్టి ఐదు సార్లు చిన్నారుల తలలపై వేసి ఆశీర్వదించారు.

తాండూరు రూరల్: మండలంలోని పల్లె ప్రాంతాల్లో ప్రజలు భోగి స్నానాలు ఆచరించారు. మహిళలు రంగురంగుల ముగ్గులు వేయగా, యువకులు భోగిమంటలు వేశారు. ఆయా గ్రామాల్లో గంగిరెద్దులు సందడి చేశాయి.

పరిగి: భోగి, మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం గ్రామాల్లో సందడి కనిపించింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మొదటి రోజును ఆదివారం ఇళ్ల ముందు మహిళలు ముగ్గులు వేసి స్వాగతం పలికారు. పరిగితోపాటు, ఆయా గ్రామాల్లో సక్రాంతి భోగి పండుగను ప్రజలు ఘనంగానిర్వహించుకున్నారు.


దోమ: గాలి పటాలు ఎగరవేస్తున్న యువకులతో సర్పంచ్ రాజిరెడ్డి


తాండూరు రూరల్: ఓ షాపు వద్ద గంగిరెద్దు విన్యాసాలు


పరిగిలో సంకాంత్రి సంబురాల్లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతులు


శామీర్‌పేట: బాబాగూడలో పొంగుతున్న భోగిపాలు

పూడూరు: మండలంలో ఆదివారం సంక్రాంతి భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున మహిళలు రంగు రంగుల ముగ్గులు వేయగా, పురుషులు భోగీ మంటలు వేశారు. పిండివంటలు, ఇతర సాంప్రదాయ వంటకాలతో భోగీ పండుగను జరుపుకున్నారు. చిన్నారులు ఉన్న కుటుంబాలు వారికి భోగిపళ్లు పోశారు.

కొడంగల్ రూరల్: కొడంగల్‌లో భోగి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే మహిళలు తమ ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో ఓఇంటి ముందు చిన్నారులు రంగురంగుల ముగ్గులు వేస్తూ కనిపించారు.

దోమ: సృష్టి మనుగడకు సూర్యుడి పాత్ర సాటిలేనిదని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు, సర్పంచ్ రాజీరెడ్డి అన్నారు. భోగి పండగ సందర్భంగా ఆదివారం యువకులు, పిల్లలతో కలిసి గాలి పటాలను ఎగరవేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. పండుగలన్నీ చంద్రుడి గమనంపై ఆధారపడితే సంక్రాంతి మాత్రం సూర్యుడి గమనం ఆధారంగా జరుగుతుందన్నారు. అన్నీ పండుగల కంటే సంక్రాంతి పండగ భిన్నంగా ఉంటుందన్నారు. రంగు రంగుల గాలి పటాలతో సూర్యుడికి కృతజ్ఞతలు తెలపడం అనవాయితీ అని తెలిపారు.

కీసర: తెలుగు సంస్కృతి, సంప్రాదాయాలు ప్రతిబింబించేలా కీసరలో సంక్రాంతి సంబురాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయమే ప్రతీఇంటి ముందు పచ్చటి తోరణాలను అలంకరించి, రంగురంగులతో ముత్యాల ముగ్గులు వేశారు. నవధాన్యాలు, గొబ్బెలతో, రేగుపండ్లతో ముగ్గులతో అలంకరించారు. చిన్నారులు కొత్త దుస్తులు వేసుకొని, చిన్న పెద్ద అనే తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేస ఆనందోత్సాహంతోట గడిపారు. బీజేపీ నాయకుడు నల్లా వెంకట్‌రెడ్డి మహిళలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దాదాపు 110 మంది మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతీ ఒక్కరికి నల్లావెంకట్‌రెడ్డి ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేశారు.

కీసర రూరల్: నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజలు సంక్రాంతి పండుగలో భాగంగా ఆదివారం బోగి పండుగను ఘనంగా నిర్వహించారు. బోగి పండుగను పుస్కరించుకుని ఇళ్ల ముందు వాకిళ్లను ముగ్గులతో నింపేసారు. ముగ్గులో గొబ్బెమ్మలు, నవధాన్యాలతో అలంకరించారు. పలు కాలనీల్లో భోగి మంటలను వెలిగించి, నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ 14వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందమైన ముగ్గులు వేసిన వారికి నగదు బహుమతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, కీసర మాజీ ఎంపీపీ స్వప్న, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

శామీర్‌పేట: శామీర్‌పేట కట్టమైసమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. అలియాబాద్ చౌరస్తా సమీపంలోని శ్రీరత్నాలయ వేంకటేశ్వర్‌స్వామి ఆలయంలో భక్తుల కిక్కిరిసిపోయింది. రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.


కీసర రూరల్: ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న నల్లా వెంకట్‌రెడ్డి


వికారాబాద్ పట్టణంలో భోగి వేడుక


పూడూరులో భోగి మంటలు

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం


విద్యుదాఘాతంతో దగ్ధమైన గుడిసె

కొడంగల్ రూరల్, జనవరి 14: మండలంలోని అంగడిరైచూర్ గ్రామంలో ఎరుకలి మల్లప్పకు చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ఘటనలో రూ.10వేలు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం తరఫున తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరాడు.

పేకాటాడుతున్న పది మంది అరెస్ట్

వికారాబాద్, జనవరి 14: వికారాబాద్, కొడంగల్, ధారూరు పరిధిలో పేకాటాడుతున్న పది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వికారాబాద్ పరిధిలో పేకాడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తెలిపారు. ధన్నారం గ్రామానికి చెందిన మొహమ్మద్, శివారెడ్డిపేటకు చెందిన అబ్దుల్ జబ్బర్ వద్ద తనిఖీ చేయగా మొబైల్‌లో ఆన్‌లైన్‌లో మట్కా ఆడుతున్నారని నిర్ధారించుకుని వారి నుంచి రూ.9960, రెండు ఫోన్లు, ఒక బైక్ సీజ్‌చేశారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొడంగల్ రూరల్: ఉడిమేశ్వరం గ్రామ సమీపంలో ఆదివారం సాయంత్రం పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్ తెలిపిన వివరాల మేరకు సీఐ రాములు ఆదేశానుసారం పోలీసు సిబ్బందితో ఉడిమేశ్వరం గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించి ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.7900 నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధారూరు: పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నామని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. మండలంలోని గట్టేపల్లి శివారులో పేకాడుతున్న ధారూరు గ్రామానికి చెందిన బి.సంగమేశ్వర్, షేక్ జాంగీర్, రవి, జాకీర్, కన్నయ్యలను పోలీసులు పట్టుకున్నారు. వీరివద్ద రూ.6,500నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాహుల్‌గాంధీ న్యాయ్ యాత్రను విజయవంతం చేయాలి



ధారూరు, జనవరి 14: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మణిపూర్ నుంచి ప్రారంభించిన న్యాయ్ యాత్ర విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.రఘువీరారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. ఈ యాత్ర దేశ రాజకీయాలను, ప్రజల జీవితాలను మలుపుతిప్పబోతుందని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మెజార్టీ లోక్‌సభ సీట్లలో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వీరశైవ సమాజం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్

వికారాబాద్, జనవరి 14: వీరశైవ సమాజం, వికారాబాద్ ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్ ఆవిష్కరించారు. ప్రతీ ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలో జగజ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ ప్రాంగణంలో జరిగే రుద్ర పారాయణం, బసవారాధన కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొని వీరశైవ సభ్యులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం అధ్యక్షుడు విజయప్ప, వీరేశం, బీచప్ప, విద్యాసాగర్, భద్రప్ప, సంగప్ప, వీరన్న పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహబంధాలు మెరుగు


క్రికెట్ క్రీడలను ప్రారంభిస్తున్న బద్దం నర్సింహారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 14: క్రీడలతో స్నేహబంధాలు మెరుగవుతాయని బీజేపీ జిల్లా నాయకుడు బద్దం నర్సింహారెడ్డి తెలిపారు. మండలంలోని అంకుషాపూర్‌లోని కేఆర్ క్రికెట్ మైదానంలో ఏసీఎల్ సీజన్-2 క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని తెలిపారు. క్రీడా విభాగంలో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని, క్రీడలతో జాతీయ, అంర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరకధార్యుడం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం కార్తీక్‌రెడ్డి, అట్ల లక్ష్మినర్సింహారెడ్డి, మల్లారెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన టీవీవీ నాయకులు


కోదండరాంను సన్మానిస్తున్న నాయకులు

పరిగి, జనవరి 14: విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రాంలు ఆధ్వర్యంలో ఆదివారం టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను కలిశారు. వెంకట్‌రాంల బృందం ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కొదండరాంను కలిసినవారిలో కౌన్సిలర్ సోమశేఖర్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు అజయ్,సాయిరెడ్డి, తులజసింగ్‌లు ఉన్నారు.

గడపగడపకు అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ


దోమ: కొండయపల్లిలో అక్షింతలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు


కులకచర్ల: పీరంపల్లి గ్రామంలో ఇంటి గోడ పై జై శ్రీరాం అని రాస్తున్న యువకులు

దోమ, జనవరి 14: కొండయపల్లిలో ఆదివారం ఇంటింటికీ వెళ్లి శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. అయోధ్యలో ఈ నెల 22న జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపెద్దలు కేశవులు, అంజిలయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

కొడంగల్ రూరల్: మండలంలోని చిట్లపల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. గ్రామస్తులు అక్షింతలతో ఊరేగింపు నిర్వహించి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్ల: మండలంలోని పీరంపల్లి గ్రామంలో యువకులు ఇంటి గోడలపై జై శ్రీరాం అని రాశారు. అనంతరం గ్రామంలోని ప్రతీ ఇంటికి శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు.


కొడంగల్ రూరల్: చిట్లపల్లిలో ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

నూతన కమిటీ ఎన్నిక

మూడుచింతలపల్లి, జనవరి 14: మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా గిరిపల్లి స్వామిని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ అందరి సహకారంతో అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా తన పై ఉన్న నమ్మకంతో అంబేద్కర్ యువజన అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొల్తూర్ గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి బాలనర్సింహ, కోశాదికారి నాగేష్, సలహాదారులు కిష్టయ్య, పోచయ్య, ఆంజనేయులు, గురువయ్య, ఎల్లేష్, కార్యవర్గ సభ్యులు రమేష్, మహేష్, సురేష్, సురేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


నూతన అధ్యక్షుడు స్వామిని శాలువాతో సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎస్ఎల్ఎన్ రద్దు చేయాలి

పరిగి, జనవరి 14: విద్యావ్యవస్థలోని ఎస్ఎల్ఎన్, ఉన్నతిలను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరత్నం, రాములు డిమాండ్ చేశారు. పరిగిలో ఆదివారం జరిగిన టీఎస్‌యూటీఎఫ్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. మూడు నుంచి ఐదవతరగతి వరకు, ఆరు నుంచి తొమ్మిదవ తరగతి వరకు అమలు పరుస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి విధానాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను గందరగోళానికి గురి చేస్తున్నాయని తెలిపారు. ఈ విధానం తరగతి గది హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని తెలిపారు. పదేళ్లుగా ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను గాలికి వదిలేశాయని విమర్శించారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వమైనా గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి మోహిజ్‌ఖాన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.వెంకటయ్య, నాయకులు మేఘ్యా, రమేశ్, బసప్ప, వెంకట్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం

బీసీ నాయకుడికి టికెట్ ఇవ్వాలి

కొడంగల్, జనవరి 14: పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ టికెట్‌ను బీసీ నాయకుడికి ఇవ్వాలని బీజేపీ కొడంగల్ నియోజకవర్గ కో కన్వీనర్ కోటకొండ రాము కోరారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోదీ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఏప్రిల్‌లో జరిగే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 400కుపైగా సీట్లతో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ టికెట్‌ను బీసీ నాయకుడు శాంతకుమార్‌కు ఇవ్వాలని కోరారు. శాంతకుమార్ గత 14 సంవత్సరాలుగా బీజేపీలో అంచెలంచెలుగా పని చేస్తూ పార్టీ కోసం తన సేవలు అందిస్తూ కార్యకర్తలకు ఆర్థికంగా సపోర్ట్ చేస్తూ పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా సంపూర్ణంగా విజయవంతం చేశారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నారాయణ, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, మండల అధ్యక్షుడు సిబి.వెంకటేశ్, మంగలి భాస్కర్, బెజ్జు రమేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ రాము

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 14: రాజ్యాంగ నిర్మాత, బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరు కృషిచేయాలని మర్రిపల్లిగూడ మైనార్టీ సంఘం నాయకుడు ఎండీ ఫయాజ్ తెలిపారు. మండలంలోని ఎదులాబాద్ చౌరస్తాలో ఆదివారం అంబేడ్కర్‌కు మర్రిపల్లిగూడ మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో 43వ జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం రచించి అంబేడ్కర్ అందరికీ సమానత్వం, స్వేచ్ఛ కల్పించాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు ఎండీ షఫీ, యాసిన్, మాజీద్, రఫీక్, వాహిద్ అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు గుమ్మడి దుర్గయ్య, నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మర్రిపల్లిగూడ మైనార్టీలు

మాతృమూర్తికి నివాళి



తాండూరు రూరల్, జనవరి 14: మండలంలోని కోటబాస్పల్లి గ్రామంలో తన తల్లి గొట్టిగ వెంకటమ్మ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి సబితారెడ్డి సోదరుడు, సిటికేబుల్ ఎండీ నర్సింహారెడి (బాబు) నివాళులర్పించారు. ఆదివారం కోటబాస్పల్లి శివారులోని స్మృతివనంలో నర్సింహారెడ్డి భార్య సుష్మిత, కూతురు, కుమారుడితో కలిసి స్మృతివనం చేరుకుని అక్కడ కుటుంబ సమేతంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రంపల్లి రాందాస్, కరన్‌కోట జగదీశ్వర్, గొట్టిగ రాజు పటేల్, రామ్‌శెట్టి, నారాయణ తదితరులు పాల్గొన్నారు